ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి:ఎమ్మెల్యే

అల్వాల్ డివిజన్ పార్టీ కార్యాలయంలో ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 13: పార్లమెంట్ ఎన్నికలో పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. శనివారం అల్వాల్, మచ్చబొల్లారం, వెంకటాపురం డివిజన్ల బీఆర్ఎస్ నాయకుల సన్నాహక సమావేశంలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడంతోనే అధిక మెజార్టీతో గెలిచానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చి ఆరు గ్యారెంటీలను అమలుపరచకపోవడంతో ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలుచేసిందన్నారు. ఎంపీ ఎన్నికలో ఇంటింటికీ వెళ్లి ఆరు గ్యారెంటీల మోసం గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, నాయకులుఅంజయ్య, అనిల్‌కిశోర్, వెంకన్న,పరమేష్,రాజేష్‌కన్న, సయ్యద్ మోసిన్, చంద్రశేఖర్, శోభన్, శ్రీధర్‌గౌడ్, రాజు, సరితారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ప్రభాకర్, జావేద్, ఆరిఫ్, సందీప్, హనుమాన్ చారి, వెంకటేష్, సురేష్, అశ్విన్, సులోచన, సరిత, హరిత, వర్ష, శోభా తదితరులు పాల్గొన్నారు.

నేడు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

మల్కాజిగిరి,ఏప్రిల్ 13: మెగా బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను ఆదివారం ఉద యం మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్‌బాగ్‌లోని బృందావన్ గార్డెన్స్‌లో ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 8121714535ల లో సంప్రదించాలని కోరారు.

ఎత్తిన పిడికిలి దించేది లేదు

- కాంగ్రెస్, బీజేపీతో బీఆర్ఎస్ పోరాటం
- తెలంగాణను తెచ్చిన పార్టీ బీఆర్ఎస్
- గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్
- ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయం
- ఎంపీగా రేవంత్‌రెడ్డి చేసిందేమీ లేదు
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 13:ఎంపీ ఎన్నికల్లో విజయం సాధించే వరకు బీఆర్ఎస్ పార్టీ ఎత్తిన పిడికిలిని దించేలా లేదు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం కేంద్రంలో బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలతో పోరాడిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మారిన రాజకీయ పరిణామాతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మర్రి రాజశేఖర్ రెడ్డిని పార్టీ అధినేత అప్పటి సీఎం కేసీఆర్ రంగంలో దించారు. బీఆర్ఎస్ పార్టీ క్యాడర్‌లో కొంత అస్పష్టత ఉన్నా దాన్ని అధిగమించడానికి అప్పటి మంత్రి కేటీఆర్ రంగంలోకి దిగారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయ పరచారు. అప్పటికే ప్రతిపక్షాల్లో గుబులు పుట్టింది. గెలుస్తామా.. ఓడుతామా అంటు మదన పడ్డారు. ప్రతి పక్షాలకు దీటుగా బీఆర్ఎస్ క్యాడర్‌తో పాటు కొన్ని సంవత్సరాలుగా దూరంగా ఉన్న మాజీ హుడా డైరెక్టర్, మల్కాజిగిరి, అల్వాల్ మున్సిపాలిటీల మాజీ చైర్మన్లు, ఫ్లోర్ లీడర్లు, కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం కృషి చేశారు. 50,177 మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలిచారు.

'అసెంబ్లీ' ఉత్సాహంతో 'ఎంపీ'కి కష్టపడుతున్న క్యాడర్

మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యంలా కనిపిస్తున్నది. ప్రజల్లో ఇంకా బీఆర్ఎస్ పట్ల ఆదరణ తగ్గలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థిని 73వేల పైచిలుకు మెజార్టీతో గెలిపించారు. అనంతరం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకు ఓటు వేయండి అంటూ రేవంత్‌రెడ్డి చేసిన ప్రచారంతో ఆయన మాటలు నమ్మిన ప్రజలు మల్కాజిగిరిలో 10వేల మెజార్టీతో గెలిపించారు. మొత్తంమీద రేవంత్‌రెడ్డి ఎంపీగా గెలిచారు. అయినా ఏమీ లాభం ఐదేండ్లు ఎంపీగా ఉన్న రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి ఎంపీల్యాండ్ నిధులు మంజూరు చేయడంలో విఫలమయ్యాడు. ప్రశ్నించే గొంతును నమ్మిన ప్రజలను నట్టేటముంచాడు. సీఎం రేంత్‌రెడ్డి మల్కాజిగిరి ఎంపీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్లు సమాచారం. అయితే ఇక్కడ నిలబెట్టిన ఎంపీ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి మల్కాజిగిరి ప్రజలకు సుపరిచితులు కాదు. దీంతో పార్టీ శ్రేణులు సైతం గెలుపుపై మల్లాగుల్లాలు పడుతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి స్థానికుడు కావడం..ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం ఉధృతంగా జరుగుతుంది. అల్వాల్ సర్కిల్ యాదమ్మ నగర్, భూదేవినగర్‌లలో నివసిస్తున్న పాలమూరు(మహబుబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల) వలస కార్మికులకు భరోసా ఇవ్వడానికినాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్(ఐపీఎస్) ప్రచారం నిర్వహించారు. ఇక బీఆర్ఎస్ గెలుపు ఖాయం, మెజార్టీయే లక్ష్యంతోనే పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహిస్తున్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

చంద్రపురి ఎక్స్‌టెన్షన్ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాప్రా, ఏప్రిల్ 13: నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కాప్రా డివిజన్ చంద్రపురి ఎక్స్‌టెన్షన్ కాలనీలో కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి సీసీకెమెరాలను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల్లో దొంగతనాలను అరికట్టేందుకు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం అన్నారు. కాలనీ సంక్షేమసంఘాలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, బీఆర్ఎస్ నాయకులు బైరి నవీన్‌గౌడ్, వెంకటేష్, కాలనీ అధ్యక్షులు సంతోష్, కార్యదర్శి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి, కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, అధ్యాపకులు

మేడ్చల్, ఏప్రిల్ 13: ఈ నెల 16న గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్టు కళాశాల కార్యదర్శి జక్కుల త్రిశూల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ కంప్యూటర్స్ సైన్స్ అండ్ ఇంజినీర్ అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ రకాల ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై పరిశోధన ప్రచురణలు, ఉపన్యాసాల ద్వారా విద్యార్థులు, అధ్యాపకులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ నర్సింహారెడ్డి, కళాశాల డైరెక్టర్ మోహన్, ప్రిన్సిపాల్ లోకనాథం, డీన్ రామసుబ్బారెడ్డి, హెచ్‌వోడీలు సుజిత్, పార్థసారధి, దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమరులకు నివాళి

కాప్రా : జలియన్‌వాలాబాగ్ కాల్పుల్లో వీరమరణం పొందిన అమరులత్యాగాన్ని కీర్తిస్తూ అమరుల స్తూపం, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రం స్ఫూర్తిగ్రూప్ ప్రతినిధులు

నేడు బోడుప్పల్‌కు ఎమ్మెల్యే మల్లారెడ్డి రాక

బోడుప్పల్, ఏప్రిల్13: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10గంటలకు పార్టీ కార్యాలయంలో నిర్వహించే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరుకానున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకోసం అనుసరించాల్సిన ప్రణాళికపై పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు.

నేడు అంబేద్కర్ జయంతి

కీసర,ఏప్రిల్ 13:కీసర ప్రధాన చౌరస్తాలో ఆదివారం ఉదయం 9గంటలకు నిర్వహించే అంబేద్కర్ జయంతి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ కోరారు.

మేడ్చల్ పట్టణంలో..

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించనున్నట్టు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణుచారి ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ మున్సిపాలిటీ క్యాంపు కార్యాలయంలో సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలని వారు కోరారు.

జూబ్లీహిల్స్ స్కూల్‌లో ఓరియంటేషన్ ప్రోగ్రాం

కీసర, ఏప్రిల్ 13: విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను బయటకు తీయడానికే పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జూబ్లీహిల్స్ స్కూల్ అకాడమిక్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమోద్ శామ్ జోయిస్ అన్నారు. మండల పరిధి రాంపల్లిదాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో 9,10 తరగతుల విద్యార్థులకు ఉమంగ్ పేరుతో పేరెంట్స్‌డే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమోద్ శామ్ జోయిస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుచరితరాయ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం

క్రిస్టఫర్(ఫైల్)

ప్రతాప్ (ఫైల్)

మల్కాజిగిరి, ఏప్రిల్ 13: వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యమయ్యారు. ఈ సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... గోపాల్‌నగర్‌కు చెందిన క్రిస్టఫర్(56) గురువారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రాత్రికి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆయన కోసం వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో కుటుంబ సభ్యులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దుర్గానగర్‌లో..

దుర్గానగర్‌కు చెందిన ప్రతాప్(35) మద్యానికి బానిసైనాడు. ఈనెల 3న ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి రాత్రికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఆయన కోసం వెతికినా ఆచూకీ దొరలేదు. దీంతో భార్య రాణి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ మద్యం పట్టివేత

ఘట్‌కేసర్,ఏప్రిల్13: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళపై పోచారం పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ రాజు కథనం ప్రకారం.. పోచారం మున్సిపాలిటీ లక్ష్మీనర్సింహకాలనీలో ఎన్.వినోద తన ఇంట్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారం తెలుసుకున్న పోలీసులు తనిఖీ చేయగా, డక్కెన్‌బ్లూ బాటిళ్ళు 11,గుడ్‌డే ప్రెస్టేజ్ విస్కీ7,కెకె బాటిళ్ళు 10,మెర్‌మోర్ డీలక్స్ విస్కీ 7,డౌన్ డౌన్ విస్కీ బాటిళ్ళు 7,ఆఫీసర్ చాయిస్ విస్కీ బాటిళ్ళు 56. మొత్తం 12.6లీటర్ల మద్యాన్ని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీటి విలువ రూ.13,860గా ఉంటుందని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బ్యాటరీలు చోరీ చేసిన యువకుడు అరెస్టు

మల్కాజిగిరి, ఏప్రిల్ 13: ద్విచక్రవాహనాల బ్యాటరీలు చోరీ చేసి తప్పించుకు తిరుగుతున్న యువకుడినిపోలీసులు అరెస్టు చేశారు. అల్వాల్ పోలీస్‌స్టేషన్ క్రైం ఇన్‌స్పెక్టర్ రాజేందర్ గౌడ్ కథనం ప్రకారం... వెంకటాపురం కాలనీలో గురువారం రాత్రి ద్విచక్రవాహనాల నుంచి బ్యాటరీలు చోరీ అయినట్లు ఫిర్యాదులు వచ్చాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శనివారం ఉదయం సికింద్రాబాద్ పికెట్‌కు చెందిన క్రాంతికుమార్ వెంకటాపురంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని తమదైనశైలిలో విచారించడంతో బ్యాటరీలు చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. అతనిని నుంచి రూ.10వేల విలువగల బ్యాటరీలను స్వాధీనం చేసుకుని క్రాంతికుమార్‌ను రిమాండ్‌కు తరలించారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం:కార్పొరేటర్

ఉప్పల్, ఏప్రిల్ 13: ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతు తోడ్పాటు అందిస్తామని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. కాలనీవాసుల ఆహ్వానం మేరకు శనివారం పలు కాలనీల్లో పర్యటించి, సమస్యలు తెలుసుకునారు. ఈ సందర్భంగా బీరప్పగడ్డ, సౌత్‌ప్రశాంత్‌నగర్, ప్రశాంత్‌నగర్ ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత పనులు చేపట్టేలా చూస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నేతలు ప్రవీణ్ ముదిరాజ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

జవహర్‌నగర్, ఏప్రిల్ 13: సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో జవహర్‌నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మె ల్యే సుధీర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు జవహర్‌నగర్ డిప్యూటీ మేయర్ పార్టీ కండువా కప్పుకుని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం పలువురుకార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు.

ఘట్‌కేసర్‌లో..

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యా దవ్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కౌన్సిలర్ నాగజ్యోతితో కలిసి సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి ఆమె పార్టీకండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి వజ్రేశ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి,డీసీసీ నాయకుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల విస్తృత ప్రచారం

కాప్రా: చర్లపల్లిడివిజన్ కుషాయిగూడలో మల్కాజిగిరి నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ బీజేపీ శ్రేణులు కాలనీల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షులు డి.నాదం, రైల్వేబోర్డు సభ్యులు ఎం.లక్ష్మణ్‌గౌడ్, ఆనంద్‌గౌడ్, వెంకటేశ్వర్లు, సహదేవ్‌గౌడ్, గణేశ్‌గౌడ్, బ్రహ్మచారి, రాంబాబు, దయానంద్, రమేశ్‌చౌదరి, నాగమణి, చంద్రకళ, జ్యోతిరెడ్డి పాల్గొన్నారు.

మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ లీగల్ సెల్ కో కన్వీనర్‌గా రాజుయాదవ్

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 13: మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ లీగల్‌సెల్ కో కన్వీనర్‌గా రాజు యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం నియామక పత్రాన్ని ఆమె అం దుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ రాంచంద ర్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఉప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆదివారం 11కేవీ జెర్సీ ఫీడర్ పరిధిలోని అభయాంజనేయ టెంపుల్ ప్రాంతం, ఈఎస్ఐ హాస్పిటల్ లేన్, లక్ష్మీనారాయణకాలనీ, ఉప్పల్ పారిశ్రామిక ప్రాంతం పరిసరాల్లో ఉదయం 10 నుంచి 1.30 గంటల వరకు, ఫెర్రో కాస్ట్ ఫీడర్‌లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు, హైదరాబాద్ సెక్యూరిటీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఉప్పల్ భగాయత్ ఏఈ తెలిపారు.

బీఆర్ఎస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా మహ్మద్ ఆబిద్

ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసిన నూతన కార్యవర్గ సభ్యులు

మేడ్చల్, ఏప్రిల్ 13: బీఆర్ఎస్ మైనార్టీ విభాగం నూతన కార్యవర్గం ఏర్పాటైంది. అధ్యక్షుడిగా మహ్మద్ ఆబిద్‌ను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా షేక్ యూసుఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అబ్దుల్ బషీర్, వైస్ ప్రెసిడెంట్‌లుగా లాయక్ అలీ, తాజ్, జుబేర్, జలీల్‌ఖాన్, జాయింట్ సెక్రటరీగా ఖమ్రుద్దీన్, సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులు శనివారం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కార్యవర్గం బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస గుప్తా తదితరులు

రామంతాపూర్,ఏప్రిల్ 13:ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం రామంతాపూర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జిల్లా అధ్యక్షులు పాండయ్య,ప్రధాన కార్యదర్శి రమేష్,కోశాధికారి శ్రవణ్,ఆధ్యాత్మిక చైర్మన్ శ్రీనివాస్,నగేష్,మేడ్చల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

హెచ్ఐసీసీలో లైవ్‌లో మోకాలి శస్త్రచికిత్స

- హాజరైన వివిధ దేశాల వైద్య నిపుణులు



మోకాలి శస్త్ర చికిత్స విధానంపై చర్చిస్తున్న వరల్డ్ రినోవ్డ్ ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ క్రిస్టియన్ క్లే, తదితరులు

మాదాపూర్, ఏప్రిల్ 13: సాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ ఇంజూరీ, ఆర్థోస్కోపీ (ఎస్ఐఎస్ఏ) 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో మోకాలి శస్త్ర చికిత్స లైవ్ కాన్ఫరెన్స్ 2024 నిర్వహించారు. జర్మనీకి చెందిన వరల్డ్ రినోవ్డ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ క్రిస్టియన్ క్లే, యూకేకు చెందిన మోకాలి చికిత్సనిపుణుడు ప్రొఫెసర్ అడ్రియన్ విల్సన్, లైవ్ సర్జన్ కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రఘువీర్‌రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మోకాలి కీళ్ల సంరక్షణలో నాన్ సర్జికల్, సర్జికల్ చికిత్సలు ఉంటాయని,వీటికి విరుద్ధంగా మోకాలి మార్పిడి అనే పద్ధతిలో మోకాలి కీలులో దెబ్బతిన్న భాగాలను తొలగించి, వాటి స్థానంలో కృత్రిమ భాగాలను అమర్చడం జరుగుతుందన్నారు. తీవ్రమైన ఆర్థరైటిస్ ఉన్న రోగులకు మోకాలి కీళ్ల మార్పిడి ప్రత్యామ్నాయ చికిత్సగా చెప్పుకోవచ్చున్నారు.అంతేకాకుండా మోకాలు చికిత్సకు సంబంధించి పలు విధానాలను వివరించారు. ఎస్ఐఎస్ఏ 25 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో లైవ్ సర్జరీని నిర్వహించారు. పలువురు యువ వైద్యులు ఆర్థోపెడిక్ సర్జన్లు ఈ రంగంలో మెళకువలను తెలుసుకునేందుకు, అనుభవాలను పంచుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఆది వారం కూడా ఈ కార్యక్రమం కొనసాగు తుందని పేర్కొన్నారు. పలు దేశాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

అల్లాపూర్,ఏప్రిల్ 13 : ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తులసీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సమాకొండల్‌రెడ్డి అన్నారు. శనివారం అల్లాపూర్ డివిజన్ పరిధి తులసినగర్ కమ్యూనిటీహాల్ లో శ్రావణి హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలతోపాటు ఈసీజీ పరీక్షలు, అలాగే వివిధ రకాల వ్యాదులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పాల్ నవీన్ పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత

బాలుడిని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించిన రాజశేఖర్‌ను అభినందిస్తున్న డీసీపీ వినీత్

మాదాపూర్, ఏప్రిల్ 13: ఇంటి వద్ద ఆడుకుంటూ తప్పిపోయిన బాలుడిని గంటలో తల్లిదండ్రులకు అప్పగించారు మాదాపూర్ పోలీసులు. శనివారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరి గింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్‌కు చెందిన మహేశ్ కుమారుడు మూడేండ్ల హరిశ్వా శనివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఇంటి వద్ద ఆడుకుంటూ తప్పిపో యాడు. ఇంటికి ఎలా వెళ్లాలో తెలియక అటు ఇటూ తిరుగుతుండగా పాదచారుడు రాజశేఖర్ బాలుడిని గమనించాడు. వివ రాలు సరిగా చెప్పకపోవడంతో రోధిస్తున్న బాలుడిని రాజశేఖర్ మాదాపూర్ డీసీపీ ఆఫీసుకు తీసుకెళ్లి అప్పగించాడు. డీసీపీ వినీత్ ఆదేశాల మేరకు మాదాపూర్ ఇన్ స్పెక్టర్ జి. మల్లేశ్ తప్పిపోయిన బాలుడి తల్లిదండ్రుల వివరాలను సేకరించి గంట వ్యవధిలో వారికి అప్పగించారు.

రైల్వే పెన్షనర్స్ సమావేశం



పెన్షనర్స్‌ను సన్మానిస్తున్న ఆర్‌వీఎస్ రాఘవరావు , కే.నారాయణ

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 13: సఫిల్‌గూడ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. సఫిల్‌గూడ రైల్వే పెన్షనర్స్ కార్యాలయంలో కార్యదర్శి కే. నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ ప్రెసిడెంట్ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫ్ రైల్వే ఆర్‌వీఎస్ రాఘవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్‌లో పెన్షనర్స్‌కు కొన్ని బ్యాంక్‌లు డీఏ ఏరియర్స్ ఆలస్యంగా ఇస్తున్నారని, 65 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ అందజేయాలని కోరుతున్నారని, ప్రతి సంవత్సరం మెడికల్ క్యాంపు పెట్టి పెన్షనర్స్‌కు మెడికల్ చెకప్ చేయించాలని కోరారు. అనంతరం లక్ష్మీబాయి కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీకే సింగ్, విద్యాసాగర్‌రావు, సనత్, పెల్లా రెడ్డి శ్రీసనత్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు లిఖిల్ కుమార్ రాచూరి, నివాసం: ఇం.నం. 4-4/3/26/27, ఫ్లాట్ నం.203, సత్యం హిల్స్ వ్యూ లాలమ్మ గార్డెన్స్ స్ట్రీట్ నం.3, దిలీప్ సూపర్ మార్కెట్ దగ్గర, పుప్పాలగూడ, హైదరాబాద్ గారు నమోదిత యజమాని మరియు స్వాధీనదారు శ్రీ ఎస్.ఎస్. శంకర్ రావు తండ్రి నారాయణ మూర్తి, నివాసం: 6-C, వెంగళరావు నగర్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్ గారితో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలం, అత్వెల్లి గ్రామం వద్ద గల సర్వే నం. 247/Aలోని 700 చదరపు గజాలు (ఎ.4-19 గుంటల మొత్తంలో) విస్తీర్ణం కలిగిన అతని ఖాళీ ప్లాట్, దాని సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: రోడ్డు, తూర్పు: పొరుగువారి ప్లాట్, పశ్చిమం: రోడ్డు గల దానిపై విక్రయ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు మరియు అడ్వాన్సు అమ్మక ప్రతిఫలాన్ని చెల్లించి, దాని అనుకూలంగా రిజిస్టర్డ్ సేల్ డీడ్ అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తిపై ఏదైనా చట్టబద్ధ హక్కు, టైటిల్ లేదా క్లెయిమ్ ఎవరైనా కలిగి ఉంటే, వారు (7) రోజులలోగా సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించగలరు. లేనిచో, నా క్లయింటు సదరు లావాదేవీతో ముందుకు సాగుతారు మరియు ఆ తరువాత ఎటువంటి క్లెయిమ్‌లు స్వీకరించబడవు.

సం/- పవన్ కుమార్ పాలకుర్తి
గ్రౌండ్ ఫ్లోర్, #G-2, గణేష్ నిలయం
సివిల్ కోర్ట్ కాంప్లెక్స్ ప్రక్కన, మేడ్చల్
సెల్: 9948291871.